సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
మంగళవారం 1 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# మైనార్టీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



-ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి పండగ చేసుకోవడం ఆనందంగా ఉంది,
-రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న చమర్తి,,, -మైనార్టీలకు అండగా ఉంటాం,,,
-పవిత్ర రంజాన్ మాస ప్రార్థనలో పాల్గొనడం ఆనందకరం,,,
-ఆనందంగా పండగలు నిర్వహించుకొందాం,,,
-ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా,,,
-బ్రాహ్మణపల్లి ఈద్గా కాంపౌండ్ వాల్ ఒక సంవత్సరం లోపు పూర్తి చేస్తామని ముస్లిం మైనార్టీ సోదరులకు హామీ ఇచ్చిన చమర్తి,
-రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** లిరంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో ప్రార్థనలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటామని, తాను ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులతో రాజంపేట నియోజకవర్గంలోని పలు ఈద్గాల వద్ద ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మైనార్టీలకు అండగా ఉండాలని హామీ ఇస్తున్నానని, నెల రోజులపాటు ఉపవాసం ఉంటూ మా అన్నదమ్ములు ఎంతో పవిత్రంగా పండుగను జరుపుకుంటారని, అలాంటి పండుగలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందని ఆయన తెలియజేశారు. ముస్లిం సోదరులు ఎక్కడైనా ఎప్పుడైనా తన అవసరం ఉంటే 24 గంటలు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలు తీర్చేందుకు , వారి తరుపున అండగా నిలిచేందుకు తోడుంటానని ఆయన తెలియజేశారు. ముస్లిం మైనార్టీలకు అండగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, మైనార్టీలతో మమేకమై ఉండడమే తనకి ఇష్టమని, ప్రభుత్వం కూడా ఇప్పటికే ముస్లిం మైనార్టీల రంజాన్ ఇఫ్తార్ విందులకు నిధులు కూడా విడుదల చేసిందని, అలాగే అనేక విధాలుగా వారికి అండగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు.

మిగతా 2లో

# శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు





5వ తేదీ నుంచి 15వరకు టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు
బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
కడప జిల్లా కలెక్టర్ చెరుకూరు. శ్రీధర్, ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జెఈఓ వీరబ్రహ్మం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** అత్యంత పురాతన చరిత్ర , చోళుల కాలం నాటి శిల్పకళా చాతుర్యం కలిగిన రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో టీటీడీ ఆధ్వర్యంలో గుత్తేదారులు చేపడుతున్న పనుల పరిశీలన నిమిత్తం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం సోమవారం ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా వారు శ్రీకోదండ రామస్వామి సందర్శనార్థం ఆలయం లోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ

మిగతా 2లో

-రాయచోటిలో
విస్తృత పర్యటన అనంతరం టీ తాగి
సేదతీరిన మంత్రి
-సాధారణ జీవితానికే పరిమితమైన మంత్రి మండిపల్లి
-ఎంత ఎదిగిన ఒదిగి ఉండటం మండిపల్లి అభిమాతమని
పలువురు ప్రశంసలు

# ప్రజల సంక్షేమానికి పరితపిస్తున్న మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిరంతరం ప్రజల సంక్షేమానికి పరితపిస్తు రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేస్తున్నారు.సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలంలో విస్తృతంగా పర్యటించి బండ్లపెంట పెట్రోల్ బంక్ సమీపంలో ఒక సాధారణ వ్యక్తుల టీ తాగడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటికి వచ్చినప్పుడు ఉదయం 6:00 గంటల నుంచి ఇంటిదగ్గర ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించి అనంతరం రాయచోటి నియోజకవర్గంలోని పలు మండలాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



మిగతా 2లో

# ప్రజలందరూ పూలబాటలో నడవాలి

-ప్రజలు కలిసి మెలిసి ఉండాలి -ఊర్లో నుంచి సైతాన్‌ను తరిమికొట్టాలి
-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్

**రాయచోటి, మేజర్ న్యూస్:** రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ ముస్లిం సోదర సోదరీమణులకు ప్రజాప్రతిని ధులకు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం ఈద్గా లో ప్రార్థనలతో రంజాన్ మాసం ముగిసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, సెక్రెటరీ అమీర్ బాష, షేక్ ఇమ్రాన్, రియాజ్ లు పట్టణ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబా సర్దార్ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరసోదరీమణులందరికీ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అల్లా చూపిన పూల బాటలో అందరిని కలుపుకొని నడవా లని,మతకల్లోహాలు రేపే సైతాను తరిమి కొట్టాలని అన్నారు. కార్యాలయంలో ఖాదర్ బాషా, షేక్ అమీర్, కరీముల్లా, షేక్ జాబీర్ తదితరులు కలిసి అలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



# పెద్దేరు కుడి కాలువ గేటుతో నీటిని విడుదల



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోనే అత్యధిక ప్రాధాన్యత కలిగిన పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు కు నీటి విడుదల తో రైతుల కళ్ళలో ఆనందం వెల్లి విరిసిందని ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్ తెలిపారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతుల సాగు, చెరువులు, మూగజీవాల తాగునీటి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి కుడి కాలువ గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. గతవారం ఎడమ కాలువకు నీటిని తంబళ్లపల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కొటాల శివకుమార్ మాట్లాడుతూ పెద్దేరు ప్రాజెక్టుతో తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల రైతులకు సాగునీరు, మూగజీవాలకు తాగునీరు, తద్వారా భూగర్భ జలాలు పెరిగి తాగునీటికి సైతం జీవకర్రగా నిలిచినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు సమస్యలపై తంబళ్లపల్లి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ మంత్రి తుమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డిల చొరవతో పరిష్కరించి ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రం తో పాటు వేలాది ఎకరాల సాగు కు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ నారాయణస్వామి, శివన్న, మల్లయ్య, సీతారాం, శంకరప్ప, వెంకటరమణ, కిట్ట, రాము, రమణ, అల్లావుద్దీన్, సుధాకర్, రమేష్, లస్కర్ శ్రీనివాసులు, జేసీబి భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనది,,

**-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్, జవహర్ భాష**



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** ముస్లింలు పవిత్రంగా భావించే దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఆవిర్భ వించడమే క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయిక రంజాన్ పవిత్రమైన పండగ అనిమాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా అన్నారు.సోమవారం సిద్ధవటం మండలంలోని భాకరాపేట, మాధవరం, ఉప్పరపల్లి, మాచుపల్లి, మహబూబ్ నగర్, చాముండేశ్వరి పేట సిద్ధవటం తదితర గ్రామ సమీపాన ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మత గురువు ఇమామ్ పీర్ భాష ముస్లిం సోదరులకు పవిత్రమైన దివ్య ఖురాన్ గ్రంథం యొక్క పవిత్రను



తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని ఖురాన్ యొక్క పవిత్రత చాలా గొప్పదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్న తీరు అభినందియమన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ అమరావతి నిర్మించడం పోలవరం ప్రాజెక్టుపై ఆయన చేస్తున్న కార్యక్రమంలో అల్లా అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు.

# మైనార్టీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని, ఆనందంలో తమను భాగస్వాములకు చేసినందుకు మరింత ఆనందం కలిగిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి మైనార్టీ నాయకులు మైనార్టీ సోదరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమానికి పరితపిస్తున్న మంత్రి

**(మొదటి పేజీ తరువాయి)**చేసి నిరంతరం ప్రజాసేవకే అంకితమయ్యారు. ఎర్రటి మండుటెండలలో కూడా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి నియోజకవర్గం లో విస్తృత స్థాయిలో పర్యటనలు చేస్తున్నారు. అభివృధి కార్యక్రమాలు ఒకవైపు, పార్టీ కార్యకర్తల బాగోగులు మరో వైపు చూసుకుంటూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళుతున్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తన నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తు కుటుంబ సభ్యులతో కూడా ఎక్కువ సమయం గడపకుండా కాసంత విశ్రాంతి లేకుండా నిరంతరం ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితమిచ్చారు. సాధారణ జీవితానికే పరిమితమైన మంత్రి మండిపల్లి ఎంత ఎదిగిన ఒదిగి ఉండటం మండిపల్లి అభిమాతమని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రశంసలు తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి



చేసేందుకు కంకణం కట్టుకున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాకు మంత్రిగా రావడం ఎంతో అదృష్టమని నియోజకవర్గ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు



**(మొదటి పేజీ తరువాయి)**అర్చకులు టీటీడీ పర్యవేక్షణలో వారికి స్వాగతం పలుకుతూ ఆలయంలోకి తీసుకువెళ్లి వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వితరణ గావించి వేద ఆశీర్వచనం గావించారు. అనంతరం వారు బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం గుత్తేదారులు ఆలయంలో చేపడుతున్న పనులను పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం వారు కళ్యాణ వేదిక వద్దకు వెళ్లి సీతారామ కళ్యాణోత్సవానికి విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్థం గుత్తేదారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 11వ తేదీన నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి వస్తున్న భక్తుల సౌకర్యాల విషయంలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని కావున పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం స్థానిక టీటీడీ పరిపాలన భవనంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ చెరుకూరి .శ్రీధర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో టిటిడి అధికారులు జిల్లా స్థాయి అధికారులు సమన్వయంగా కలిసికట్టుగా పనిచేసి నాణ్యత లోపం లేకుండా కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాడు. అత్యంత ప్రధానంగా ఏప్రిల్ 11వ తేదీ రాత్రి టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు రాజకీయ ప్రముఖులు, వస్తు ఉండడం చేత ఒక ప్రణాళిక ప్రకారం ముందస్తు పనులన్నీ క్రమ బద్ధీకరించి టీటీడీ అధికారులు జిల్లా ప్రభుత్వాధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. కల్యాణోత్సవంలో భక్తులు కూర్చుని కళ్యాణాన్ని వీక్షించేందుకు గ్యాలరీలను ఏర్పాటు చేశామని ఒక్కొక్క గ్యాలరీ కి ఒక్కొక్క పర్యవేక్షకుడు కచ్చితంగా ఉంటూ భక్తులకు అన్ని సౌకర్యాలు అందిస్తారన్నారు. క్యూ లైన్ ల వద్ద ప్రసాదాల వితరణల వద్ద, ముత్యాలు, తలంబ్రాల పంపిణీల వద్ద తొక్కిసలాటలు లేకుండా పోలీసు వారు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవికాలం కావడం చేత ప్రతి ఒక్క భక్తునికి ప్రసాదము మజ్జిగ మంచినీరు కచ్చితంగా పంపిణీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కడప రాజంపేట వైపు నుంచి వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు, జిల్లాల వారీగా ఎన్ని బస్సులు ఒంటిమిట్టకు వస్తున్నాయో తెలుసుకొని వాటికి అన్నింటికీ వాహన ప్రదేశాలు ముందుగానే నిర్ణయం చేసుకోవాలన్నారు. ఒకవేళ పార్కింగ్ ప్రదేశాలు దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణ వేదిక వద్దకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఉచిత బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ





అధికారులను ఆదేశించాడు. అదేవిధంగా వాహన ప్రదేశాల వద్ద టోయిలింగ్ వాహనాలను సిద్ధం చేసుకోవాలన్నాడు. కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఆకర్షణీయంగా ఉండేందుకు పెద్ద పెద్ద విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేయాలన్నాడు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలు అందించేలా అధికారులు కృషి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, నిర్విరామంగా విద్యుత్ సరఫరా, పోలీస్ కంట్రోల్ రూమ్, ఆర్టీసీ రవాణా, సూచిక బోర్డులు ఏర్పాటు, సీసీ కెమెరాలు, అత్యవసర 108 వాహన, అగ్నిమాపక వాహనాల ఏర్పాటు, విచారణ కేంద్రాలు, మెడికల్ క్యాంపులు, అత్యవసర మందులు, హెల్ప్ లైన్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించాడు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ టీటీడీ అధికారులు విజిలెన్స్, జిల్లాస్థాయి పోలీస్ యంత్రాంగంతో మమేకం చేసుకొని ట్రాఫిక్ విషయంలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏ విషయంలోను రాజి పడకుండా ప్రణాళిక ప్రకారం ఉత్సవాలకు వస్తున్న భక్తుల కోసం మెరుగైన బాధ్యతలు నిర్వర్తించి జగదభిరాముని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. కల్యాణోత్సవంలో గ్యాలరీల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి పోలీసు బందోబస్తు ముమ్మరం చేస్తామన్నాడు. గతంలో టీటీడీ నిర్వహించిన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను, వాటి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా చిన్న పొరపాటు లేకుండా పోలీసు, విజిలెన్స్, టీటీడీ ,ప్రభుత్వ అధికారులు ఒకరినొకరు తమ వంతుగా సహాయం చేసుకుంటూ ఏడాది బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నాడు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నాడు. అన్ని వాహన ప్రదేశాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నాడు. వాహనాల ద్వారా బస్సుల ద్వారా కల్యాణోత్సవానికి వస్తున్న భక్తులకు ట్రాఫిక్ విషయంలో ఎటువంటి అంతరాయం కలిగించ మన్నారు. నిర్వర్తించాల్సిన పనులన్నీ పక్కాగా అమలు చేస్తామన్నాడు. అనంతరం టిటిడి జెఈఓ వీరబ్రహ్మం మాట్లాడుతూ టీటీడీ అధికారులందరూ జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని ఒక ప్లాన్ ప్రకారం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని అధికారులను కోరాడు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీల వద్ద సేవకులను నియమిస్తామన్నాడు. గతంలోని అనుభవాలన్నీ తమకు గుర్తు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ముందుగానే అన్ని సమకూరుస్తామన్నాడు. ఎక్కడ కూడా ఏ విషయంలోనూ రాజీ పడకుండా ఎటువంటి పొరపాట్లు జరిగేందుకు తావు లేకుండా అత్యంత పకడ్బందీగా శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేస్తామని పత్రికా సమావేశంలో తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, కడప, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయి శ్రీ, చిన్నయ్య, టీటీడీ డిప్యూటీ ఈవో నగేష్ ,ఆనంద్ నాయక్, ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఓ నాగరాజు, వెంకటారావు, శ్రీనివాస్ రెడ్డి ,రమణయ్య, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చిట్వేలిలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ ప్రార్థనలు



**చిట్వేలి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంహిందూ ముస్లిం భాయి భాయి అని చిట్వేలి ప్రజలు చాటారు, గురువారం రంజాన్ పండుగ సందర్భంగా చిట్వేలి ముస్లిం సోదరులు ఉదయం 8 గంటలకే ఈద్గా వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం మానవాళికి సన్మార్గం చూపించి ప్రపంచశాంతి నెలకొల్పాలని అల్లాహ్ తో దుఆ చేశారు. వారం రోజుల నుండి జామియా మసీదు కార్యనిర్వాహకులు ఈద్గా మైదానాన్ని శుభ్రపరిచి వసతులన్నీ దగ్గరుండి పర్యవేక్షించి ప్రార్థన కొరకు వచ్చే భక్తుల కొరకు ఎలాంటి లోటు రాకుండా ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ ప్రార్థన స్థలానికి చిట్వేలి పట్టణంలోని హిందూ సోదరులు కూడా హాజరై వారికి సాత్వనగా నిలిచి ప్రార్థన చేశారు. రంజాన్ మాసం ప్రారంభం నుండి ముస్లిం సోదరులు 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. చిట్వేలి మండలంలో ఉన్న నాలుగు మసీదులలో జామియా మసీదు మదీనా మసీదు నగిరిపాడు మరియు తిమ్మాయపాలెంలోని మసీదులను కొత్త పెయింట్ లతో మరియు విద్యుత్ దీపాలతో నెలపొడుపున అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు మరియు భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు వసతులు పరిశీలించి మసీదు కమిటీ సభ్యులు మరియు మత పెద్దలు చాలానిష్టగాదైవకార్యములోనిమగ్నమై చర్యలు చేపట్టారు.. అలాగే చిట్వేల్ పరిసర ప్రాంతాలలోని హిందూ మరియు ముస్లిం సోదరులు కలిసి ఇఫ్తార్ విందులలో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంతో హిందూ మరియు ముస్లిం కుటుంబాలమధ్యనఉన్న సత్సంబంధాలను చిట్వేలి ప్రజలు చాటుకున్నారు.ముస్లిం సహోదరులు అందరూ కలిసి ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు, తదనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రార్థనానంతరం హిందూ ముస్లిం సోదరులు ఒకరినొకరు ఇళ్లకు ఆహ్వానించుకొని కలిసి ఈద్ విందులు ఆరగించడం మా చిట్వేలి మండలంలో ఆనవాయితీ.చిట్వేలి సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం వారి సిబ్బందితో కలిసి ప్రార్థన స్థలాలు అన్ని సందర్శించి ముస్లిం సహోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు




# ప్రభుత్వాలు మారుతున్న పూర్తికాని భవనం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం మధ్య భాగాన మండల విద్యాశాఖ కార్యాలయం అనుబంధంగా ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అక్కడ భవన నిర్మాణానికి అంకురార్పణ జరగడం శుభపరిణామమే అయినప్పటికీ దాదాపు దశాబ్దం పూర్వం ఇక్కడ భవన నిర్మాణానికి పూనుకొని స్లాబ్ వరకు తీసుకురావడం సంతోషం అయినప్పటికీ ప్రస్తుతం ఆ భవనం పూర్తికాక అసంపూర్ణంగా ఉండడంతో ఉపాధ్యాయులకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అసౌకర్యంగా ఉందని వారు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు తక్షణమే మండల స్థాయి ఉన్నతాధికారులు మండల అభివృద్ధికార్యాలయానికి ఎదురుగా అలా దర్శనమిస్తూ అసంపూర్ణంగా ఉన్న ఆ భవనం పైన ఎవరు కూడా దృష్టి పెట్టకపోవడం బాధాకరం అభివృద్ధిపట్లఅధికారులకు ఏమాత్రం శ్రద్ధ ఉందో అర్థం చేసు కోవచ్చు ప్రజలకోసం అహర్నిశల కష్టపడుతూ సేవా దృక్పథం కలిగిన మండల నాయకులేప్రస్తుతంకొదవలేదు అలాగే అధికా రంలోకి రాకమునుపే



ప్రస్తుతం అధికార పార్టీకి ఇన్చార్జిగా ఉన్న వ్యక్తి ఎన్నో దానధర్మాలు సేవ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నాడువచ్చిన తర్వాత కూడా చేస్తూ ఉన్నారు ఇప్పుడైనాఉపాధ్యాయులకు అసౌకర్యంగా ఉన్న ఈ భవనం పైనవారుదృష్టిపెట్టి ఈ భవనానికి సరైన నిధులు కేటాయించే విధంగా ప్రయత్నం చేసి పూర్తిచేయాలని ఉపాధ్యాయులు కోరుచున్నారు

# మంచాలమ్మ ఆలయాన్ని దర్శించుకున్న మేడా విజయశేఖర్‌రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలం ఆడపూరు గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ మంచాలమ్మ దేవత జాతరలి మహోత్సవంలో గ్రామస్తులు ఆలయ కమిటీ మెంబర్లు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు జాతర కార్య నిర్వాహకులు ఆలయ కమిటీ మెంబర్లు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక ప్రార్థనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో నందలూరు మండలం మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య, రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య, మదన్ మోహనపురం సర్పంచ్ చుక్క యానాది, ఆడపూరు బాబు, దిలీప్,జయచంద్రరెడ్డి, పాటూరు శ్రీను, శంకర,శంకర్ రాజు, నీలిపల్లి రెడ్డయ్య,బద్దిరెడ్డి,టంగుటూరుగుజ్జులఈశ్వరయ్య,గుగ్గిల సుబ్బరాయుడు, చుక్క పుల్లయ్య, నీటి సంఘం అధ్యక్షుడు చుక్క కొండయ్య, స్కూల్‌కమిటీచైర్మన్‌తోకలవెంకటరమణ,చుక్క వెంకటేశు,చింతకాయల వెంకటరత్నం,నందిమపల్లినీటిసంఘంఅధ్యక్షుడు పాలగిరి మల్లీ,బీగాల బాబు,మండెంనాగరాజుఎల్లమ్మరాజుపల్లిసుబ్బారెడ్డి,తెదేపా పార్టీ నాయకులుకార్యకర్తలుగ్రామప్రజలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు,

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### కళా బంధు చిక్కాల బాలాజీ రావు

**నందలూరు మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కళాబంధు చిక్కాల బాలాజీ రావు కొనియాడాడు. ఆయన సతీమణి స్వర్గీయ చిక్కాల జయలక్ష్మి స్మారకార్థం నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు 17 మందికి ఉగాది పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును ముఖ్య అతిథి నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ మరియు దాత చిక్కాల బాలాజీ రావుల చేతుల మీదుగా స్థానిక లైబ్రరీ నందు ఆదివారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. అనంతరం సర్పంచ్ జంబు సూర్య నారాయణ మాట్లాడుతూ దాతృత్వం కొందరికే వుంటుందని, అటువంటి వారిలో బాలాజీ రావు ఒకరని, పారిశుద్ధ్య కార్మికుల సేవలు గుర్తించి వారికి వస్త్ర దానం చేయడం ఆనందదాయకం అని ఆయన్ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్



కుమార్ మాట్లాడుతూ బాలాజీ రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్మికుల దినోత్సవం మేడే నాడు పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు అందజేస్తామని, అలాగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు కూడా నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల చలపతి, గాయకులు బాలసుబ్రహ్మణ్యం స్వామి, విశ్రాంత రైల్వే ఉద్యోగి చామంచి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల్ ఫిత్ర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్న ముస్లింసోదరులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రంజాన్ మాసంలో పూర్తి నెలరోజుల ఉపవాసదీక్షను నియమ,నిష్టలతో విధిగా పాటించి ఖురాన్ పారాయణం,ప్రత్యేక ప్రార్థనలైన తరావీహ్‌లను పాటించి పూర్తి ఆధ్యాత్మికంగా, దైవ చింతనతో నెలరోజులు గడిపి మరియు నిరుపేదలైన బంధుమిత్రులకు, వితంతువులకు,అనాథలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి,రంజాన్ మాసం పూర్తి చేసుకున్న సందర్భంగా నెలవంక చూసిన అనంతరం నేడు ఈదుల్ ఫిత్ర్ పండుగను ఘనంగా నిర్వహించుకున్న ముస్లింసోదరులు,ఈ సందర్భంగా రైల్వేకోడూరులోని మైసూరు వారిపల్లెలోని కొత్త ఈద్గాలో వేలాది మంది ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా మతగురువు ప్రసంగిస్తూ రంజాన్ మాసంలోని ఉపవాసదీక్ష ద్వారా ఆకలిదప్పిక విలువ తెలుస్తుందని మరియు దానధర్మాల ద్వారా నిరుపేదలైన బంధువులకు,వితంతువులకు,అనాథలకు ఆర్థిక సహాయంచేయడంద్వారాసృష్టికర్త సంతోషిస్తాడనితెలియజేశారు.ప్రత్యేకప్రార్థనల అనంతరంముస్లింసోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుంటూఈద్‌శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈద్ ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన భక్తులకుచల్లటిమంచినీరుతదితర సౌకర్యాలనుఈద్గా కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.



# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దుచేయాలి

### – నిరసనగా నల్లరిబ్బన్లతో ప్రార్థనల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ చేతికి నల్లరిబ్బనుతో సోమవారం జరిగిన రంజాన్ ఈద్గ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు నల్లరిబ్బన్లు ధరించి రంజాన్ ప్రార్థనలకు హాజరయ్యారు.ప్రార్థనల అనంతరం రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి ఉన్న వక్ఫ్ బోర్డు చట్టంలో సంబంధంలేని వారిని చొప్పించేలాసవరణ బిల్లు తేవాలని చూస్తున్న కేంద్రప్రభుత్వ నిర్ణయం దుర్మార్గమన్నారు. దేశవ్యాప్తంగా పార్టీలకతీతంగా ముస్లిం మైనార్టీలు ఉద్యమించి వక్ఫ్ సవరణ బిల్లును అడ్డుకోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ పీర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను ఆదర్శంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం

15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభం - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**చిన్నమండెం, మేజర్ న్యూస్:**రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలం, చిన్నమండెం టౌన్ నందు 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందులో భాగంగా నేడు సంబేపల్లి టౌన్ లో 15 లక్షల రూపాయలతో మంజూరైన సిమెంట్ రోడ్డు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరూ తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నేత శ్రీనివాసులు రెడ్డి

రాయుడు కాలనీలో ముస్లిం,మైనార్టీ నేతలతో కలిసి ఈద్-ఉల్-ఫితర్ ప్రార్ధనలో పాల్గొన్న మడితాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు నేడు రంజాన్ పర్వ దినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపు కొన్నారు. రాయచోటి పట్టణం శివార్లలోని రాయుడు కాలనీలో ఉన్నటువంటి ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ ప్రార్ధనలో టిడిపి నేత మడితాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజన్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని ఆకాక్షించారు.పవిత్ర రంజాన్ పర్వదినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారన్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదిన మన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.వారి వెంట రాయుడు కాలని టిడిపి నాయకులు రంజిత్ రాయల్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఏకవీర గంగమ్మ తల్లి జాతర

**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్** :
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి పంచాయతీలో జె వడ్డేపల్లిలో వెలసిన శ్రీ వేకవీర గంగమ్మ అంగరంగ వైభవంగా ఏకవీర గంగమ్మ జాతర ఆదివారం సాయంత్రం నుండి ప్రారంభం మై ఓబులవారిపల్లి నడిబొడ్డున ఉన్న శ్రీ సత్యమ్మ తల్లి దేవస్థానం వద్ద ఆదివారం రాత్రి అంతా కథలు చెప్పుకుంటూ ఈ రాత్రంతా ఘనంగా అమ్మవారి గురించి ప్రత్యేక కథల ద్వారా తెలియజేయడం అనంతరం తెల్లవారు జామునండి అమ్మవారిని ఊరంతా ఊరేగిస్తూ ప్రతి ఇంట ప్రతి వీధి వీధికి తిరుగుతూ అనేకపోతులను కోళ్లను బలి ఇస్తూ కొబ్బరి కాయలు కొట్టుతూ అమ్మవారికి నైవేద్యాలు అందిస్తూ సంబరాలుగా బ్యాండ్ మేళాలతో మంగళవాద్యాలతో పలకలతో ఎంతో ఆనందంగా రంగులు చల్లుకుంటూ వసంతాలు పోసుకుంటూ అమ్మవారిని ఓబుల వారిపల్లి అరవపల్లి బొంత వారి పల్లి కల్లాలమెట్ట పోస్ట్ ఆఫీస్ లైన్ పోలీస్ లైన్ మరియు మర్రిచెట్టు నుండి వైకుంట రోడ్డు వీధి గాదెల వీధి పుట్టికి వారి పల్లి శివ శంకరాపురం కటిక వారి పల్లి కే వడ్డేపల్లి ముద్దునవ్పల్లి అన్ని ముగించిన అనంతరం జై వడ్డేపల్లి నందు వీధివీధిన ఊరేగిస్తూ అనంతరం అమ్మవారి గుడిలోకి రెండు దినములకు చేరుకోవడం జరుగుతుంది అంతేకాకుండా ఏకవీర గంగమ్మ తల్లి దేవస్థానం నందు సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుండి మొదలుకొని రాత్రి 10 గంటల వరకు ప్రత్యేక పూజలు చేస్తూ అమ్మవారి ప్రసాదములను అక్కడికి వచ్చిన భక్తులకు అందజేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఇక్కడ సంప్రదాయంగా ఉంటుందని ఆలయ పెద్దలు , పలువురు గ్రామాల పెద్దలు ప్రజలు చెప్పుకో దగ్గ విషయం అని గ్రామాల ప్రజలు కొనియాడుతున్నారు.




# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

చిన్నమండెంలో మసీదును సందర్శించిన మంత్రి



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా చిన్నమండెం మండలం, చిన్నమండెం టౌన్ లోని మసీదును సందర్శించి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రికి ముస్లిం సోదరులు స్వీట్లు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. చిన్నమండెం మండలంలో హిందూ ముస్లింలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకోవడంతో మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లం అశోక్ కుమార్ కు ఉగాది పురస్కారం



**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నందు నిర్వహించిన ఉగాది సంబరాలలో భాగంగా కవి సమ్మేళనం లో పాల్గొన్న నందలూరు కి చెందిన అల్లం అశోక్ కుమార్ అనే ఉపాధ్యాయునికి ఉగాది పురస్కారం అందజేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు కవి సమ్మేళనంలో పాల్గొన్న అల్లం అశోక్ కుమార్‌ను కలెక్టర్ చామకూరి శ్రీధర్ మరియు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా పట్టు శాలువా, పూలమాల, జ్ఞాపికతో సన్మానించడం జరిగింది. ఈయన ప్రస్తుతం పెనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమం - స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాకారం పై వచన కవితను వినిపించి ప్రశంసలు అందుకున్నారు. ఈ పురస్కారం నందలూరు వాసి కి దక్కడం ఎంతగానో సంతోషించదగ్గ, గర్వించదగ్గ విషయమని ఎస్ .టీ.యు. నందలూరు మండల శాఖ అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్ ఎమ్డీ షఫీవుల్లా, లీలా కృష్ణయ్య, జిల్లా నాయకులు మోహన్ రాజు, సంజీవ్ ప్రసాద్, రవిశంకర్ రెడ్డి, భరత్ కుమార్, నరసింహా రావు , జేవీ రమణ, మండల నాయకులు మహేశ్వర బాబు, మార్కండేయ రెడ్డి, వెంకటేష్, సురేష్ బాబు, శివ ఫణీంద్రలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన పుల్లంపేట బిజెపి నేతలు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నీ పుల్లంపేట బిజెపి నేతలు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పుల్లంపేట కు చెందిన సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కిషన్ మోర్తా సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ రాంప్రసాద్ రెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి అభివృద్ధిని ఎవరూ మర్చిపోలేరని, అటువంటి నాయకుడు బిజెపిలో ఉండడం, ప్రస్తుతం బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నాడంతో, ఆయనతోపాటు మేము కూడా అడుగులు వేసేందుకు సిద్ధమయ్యామని, ఆయన సూచనలు సలహాలతో భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేసేందుకు బీజేపీ నాయకులుగా తమ సిద్ధమని, అలాగే భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి ఆయన సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయనీ వారు తెలియజేశారు.



# శుభాల వసంతం రంజాన్

– మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి – ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట

– రంజాన్ సంధర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శుభాల వసంతం రంజాన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం రాయ చోటి పట్టణంలోని ఈద్గాలో జరిగిన నమాజ్ ప్రార్ధనలలో ముస్లిం సోదరులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి నేడు భక్తి శ్రద్ధలతో , సంతోషాలుతో పండుగ జరుపుకుంటున్నారన్నారు.నమాజ్ ప్రార్ధనలలో వేలాది మంది పాల్గొన డం హర్షనీయ మన్నారు. ఈద్గాలో ప్రార్థనల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసినఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి ఆయనప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గత జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.అల్లా దయతోప్రజలం దరూసుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవించాలని, మత సామం స్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి : నమాజ్ ప్రార్ధనల అనంతరం శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులును ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మత పెద్దలనుంచి శ్రీకాంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఈద్గా అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషి అభినంద నీయం: ఈద్గా అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయ మంటూ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈద్గా ప్రహరీ గోడ, వజూఖానా నిర్మాణాలు, పెయిం టింగ్స్ తదితర అభివృద్ధి పనులలో ఎంపి మిథున్ రెడ్డి,మాజీ ఎం ఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ల కృషి ఎనలేనిదంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు ఆవుల బషీర్ ఖాన్, జమాల్ ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మాజీ జెడ్ పి కో ఆప్షన్ సభ్యుడు అలీ నవాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్ బాష,సాదిక్ అలీజాకీర్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్ , సాదిక్ అలీ,రౌనక్,రియాజ్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, జిన్నా షరీఫ్, అల్తాఫ్,రౌనక్, రియాజుర్ రెహమాన్, నవరంగ్ నిస్సార్, అన్నా సలీం,ఇర్ఫాన్, గౌస్ ఖాన్ , ఇర్ఫాన్ ,జాఫర్ అలీ ఖాన్,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, కొత్తపల్లె ఇంతియాజ్,నవాజ్ క్రిష్, అబుజర్, నవాజ్,మాజీకౌన్సిలర్ ఆనంద్ రెడ్డి, ఫైరోజ్ ,తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు





**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొనంపేట బి.ఎర్రగుడి గ్రామము నందు వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయం నుంచి ఊరేగింపుగా బిందు సేవకు బోరు దగ్గరికి వచ్చారు. కలశాలు ధరించిన భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు జ్యోతిని, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ప్రథమ జ్యోతిని వెలిగించారు. రెండవ జ్యోతిని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్య నారాయణ, జాతీయ అధ్యక్షులు బండారు రఘురామయ్య వెలిగించారు. జోతులతో, నాద బృందాలు, అమ్మవారిని, భక్తిశ్రద్దలతో తలపై ఉంచుకొని, అమ్మవారి భక్తి గీతాలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, విశేషంగా అలంకరించింది. బాణసంచా పేలుస్తూ, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా, కనువిందుగా అమ్మవారు జ్యోతి స్వరూ పిణిగా, ఆలయ వీధులలో, ప్రజలకుభక్తులకు,దర్శనమిచ్చారు అమ్మవారి గ్రామోత్సవం కనుల పండుగా సాగింది. జ్యోతి ఉత్సవాలను చూసేందుకు వివిధ మండలాల పెద్ద సంఖ్యలో, భక్తులు, ప్రజలు తరలిరావడంతో, అన్ని విధులు కిటకిటలా డాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అధ్యక్షులు కొరకూటి నరసయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గుద్దేటి రెడ్డెయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భోజనపు వెంకటరమణ, భోజనపులక్ష్మీనారాయణ,కొరకూటి గోవిందు, కొరకూటి వీర నరసింహులు, భోజనపు రామయ్య,డక్కఓబులేసు,చిన్న గాలి మోహన్, దండే శ్రీనివాసులు భోజనపు రామకృష్ణ , టేకూరి వెంకటసుబ్బయ్య తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ గౌరవాధ్యక్షులు సంగీనాథం ఆంజనేయులు, రాయవరపు రామచంద్రయ్య , అధ్యక్షులు కళ్యా సుధాకర్, ప్రధాన కార్యదర్శి పల్లా నర సింహారావు కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు సుంకర రామచంద్రుడు. బి ఎర్రగుడి ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు

– రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, మేజర్ న్యూస్ :** రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అన్ని మౌలిక వసతులు కల్పించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్న మండెం మండలం, బెస్తపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల కాలంలోనే గ్రామాలలో సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రాధాన్యత క్రమంలో గ్రామాలలో బోర్లు వేసి ప్రజలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలం, బెస్తపల్లి గ్రామంలో నేడు నూతన బోరును ప్రారంభించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా మంత్రికి బెస్తపల్లి గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోపలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మాన్ని కాపాడడం,అందరినీ సమానంగా గౌరవించడమే ఇస్లాం ధర్మం

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి

– రంజాన్ వేళ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఇస్లాం మతంలో అందరినీ సమానంగా గౌరవి స్తారని,ధర్మాన్ని కాపాడుతూ పేదలను ఆదుకునేందుకు ముందుంటారని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె పట్టణంలో నక్కలదిన్నె ఈద్గా వద్ద జరిగిన ఈద్–ఉల్–ఫితర్ సామూహిక ప్రార్ధనలకు మదనపల్లెవైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ హాజర య్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేస్తూ సంప్రదాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను అనేక ప్రార్ధనల ద్వారా ప్రసన్నం చేసుకుంటారనినెలవంక దర్శనంతో ఈద్ జరుపుకుంటారని తెలిపారు.పవిత్ర మాసాన్ని ఆచరించి ఎందరికో దానధర్మాలు చేస్తూ ముస్లిం ధర్మం ప్రకారం నడుచు కుంటారని తెలిపారు.సర్వమతాల సారాంశం ఒక్కటేనని ఈపండగతెలియజేస్తుంద న్నారు.ఈ కార్యక్ర మంలోఇర్ఫాన్,చిప్పిలిమల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్ బాబు,పాల్గొన్నారు.



# ఖాదరవల్లి ఆహ్వానం మేరకు విందుకు హాజరైన మంత్రి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ నందు నివాసం ఉంటున్న బోనమల ఖాదర్ వలీ ఆహ్వానం మేరకు వారి ఇంటికి విందు భోజనానికి హాజరయ్యారు.రంజాన్ పండుగ సందర్భంగా టిడిపి నాయకులు బోనమల ఖాదరవల్లి మంత్రిని ఆహ్వానించి విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలో పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ, రూరల్లోని ఈద్గాలవద్దకు సోమవారం ఉదయం7.30కే వెళ్లారు. నెల రోజులు ఉపవాస దీక్షలుచేపట్టిన ముస్లింలు, నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను వాడవాడలా జరుపుకుంటున్నారు. పట్టణంలోని ముస్లింలు రాగిమాను నుంచి వందలాదిమంది అల్లా హుఅక్బర్ అంటూ క్రాస్ రోడ్డులోని ఈద్గాకు చేరుకుని ఆలింగనం చేసుకుని ప్రార్థనలు చేశారు..

# ఘనంగా రంజాన్ వేడుకలు...

– ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. 29 రోజులు ఉపవాసం పూర్తి చేసుకున్న ముస్లింలు నెలవంక దర్శనంతో శనివారం ఈద్–ఉల్–ఫితర్ ను ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్ పండుగను జరుపుకున్నారు. ములకలచెరువులో ఉదయం ఏడు గంటలకు జామియా మసీదు, ఆక్సా మసీదు, మక్కా మసీదు,మదీనా మసీదుల నుండి ముస్లిం సోదరులు కదిరి రోడ్డు లోని ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈద్గా వద్ద హాజరత్ మౌలానా ఇలియాస్ ఖాన్ రంజాన్ పండుగ యొక్క విశేషతను తెలియజేస్తూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలు కలిగి నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షను పూర్తిచేసిన వారు అల్లాహ్ యొక్క అనుగ్రహం పొందడం జరుగు తుందని తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థన, దువా చేసారు. ముస్లిం సోదరులందరూ ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకుని పేద ప్రజలకు దానధర్మాలు చేశారు. మండలంలోని అన్ని మసీదులలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు జామియా మసీదు ముతవల్లి తెలియజేశారు.



# ట్రాక్టర్ ఢీకొని ద్విచక్రవాహనదారుడు దుర్మరణం



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన సోమవారం ములకలచెరువు మండలం ,బురకాయలకోట వద్ద చోటుచేసుకుంది. పోలీసులకథనంమేరకు వివరాలు. మదనపల్లి పట్టణం, అమ్మ చెరువు మిట్టకు చెందిన శ్రీరాములు కొడుకు కంపొళ్ల శంకర (43) టెంపోనడుపుకునిభార్య శాంత,పిల్లల్ని పోషించుకుంటన్నాడు. ఈ క్రమంలో తన అత్తగారి ఊరులో జరుగుతున్న జాతరకు ద్వి చక్రవాహనంలోవెళుతుండగామార్గ మధ్యం లోని బుర కాయలకోట వద్ద ట్రాక్టర్ ఢీకొని శంకర దుర్మరణంచెందాడు. విషయం తెలి సిన కుటుంబీకులువిషాదంలో మునిగిపోయారు.

# సుగవాసి కొండన్న భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంమాసాపేటకుచెందినటిడిపి నాయకులుసుగవాసికొండన్న పాలకొండ రాయుడు మృతి చెందడంతో ఆయన భౌతికాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సుగవాసి కొండన్న మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడలు యువతకు అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ జయ భాస్కర్ రావు



క్రీడలను ప్రారంభిస్తున్న అతిథులు

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లోని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో స్మాషర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ రైల్వే డాక్టర్ విజయ భాస్కర్ రావు, ఎఎస్ఐ మోస్సెస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జయ భాస్కర్ రావు మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం కలిగి ఉండడం మంచి పరిణామం అని దానిని ప్రోత్సహిస్తున్న టువంటి ఈ స్మాషర్స్ గ్రూప్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా గెలుపోవటములను సమానంగా పరిగణించే అలవాటు ఏర్పడుతుందని దానివల్ల ఏ విషయాన్ని అయినా పాజిటివ్ థింకింగ్ తో ముందుకు పోతారని ఆయన అన్నారు. ఏఎస్ఐ మోస్సెస్ మాట్లాడుతూక్రీడలుఅనేటివి యువతకు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామాలు క్రీడలుపాల్గొన్నవారుఉత్సాహంగాఉంటారనిఅన్నారు. ఈ బ్యాట్మెంటన్ క్రీడలు స్మాషర్ గ్రూప్ సభ్యులు కలిసే నిర్వహించడం మంచి పరిణామమని ఆయన అన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఆర్గనైజర్లుఎస్పైశ్రీధర్ బాబు రైల్వే ఎంప్లాయిస్ సాంగ్ నాయకులు మూర్తి రవిశంకర్ స్మాషర్స్ గ్రూప్ ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్. హీరేందర్ సింగ్ , మోహన్, అఖిల్, రాఘవ, ఆనంద్, అరుణ్ కమిటీ సభ్యులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 3న మండల సాధారణ సర్వసభ్య సమావేశం



– ఎంపీడీవో దిలీప్ కుమార్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం అనగా ఈనెల 3వ తేదీన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

– ప్రార్థనల్లో పాల్గొన్న వేలాది మంది ముస్లిం సోదరులు





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని బి.కొత్తకోట మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం బి.కొత్తకోట పట్టణం,పిటియం రోడ్డులోని ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నామే రంజాన్పర్వదినమన్నారు.ప్రతి ఏడాది హిందూ,ముస్లిం సోదరులుకలిసిఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు.ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి,పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఇక సీఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు ఆధ్వర్యంలో ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సీఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ముస్లిం సోదరులువారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, మాజీ ఉప సర్పంచ్ మాలిక్, జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్ భాష, డాక్టర్ అరిఫ్,హౌసింగ్ సొసైటీ మెంబర్ వల్లి, కో–ఆప్షన్ మెంబర్ నాసర్, ఎస్ఎస్ఫయాజ్,గుమ్మడికాయలచాంద్ భాషా, సాదిక్, సద్దాం, ఖాదర్ బాషా,జాఫర్ బై, స్వాతి జిరాక్స్ సెంటర్ చాంద్ బాషా,పెద్ద మాలిక్, డాక్టర్ ఇలియాజ్,తబ్బు,జిలాన్, ఇంతియాజ్, మటన్ రఫీ, షఫీ, మియా,షామీర్,ముజీర్,ముజాహిద్,అష్రఫ్ అలీ,బాబా, పాల్గొన్నారు.

# నడివీధి గంగమ్మ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

పొలిమేరపల్లెలో నడివీధి గంగమ్మ తల్లి దేవర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నడివీధి గంగమ్మ తల్లి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం చిన్నమండెం మండలం పొలిమేరపల్లెలో నడివీధి గంగమ్మ దేవర ఉత్సవం సందర్భంగా వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, అభిమానులు ఇచ్చిన విందులలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు.పొలిమేరపల్లెలో వైఎస్ఆర్ సిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, నాయకులు,కార్యకర్తలు వట్టం కృష్ణారెడ్డి, ఆనంద్ రెడ్డి, లక్ష్మీరెడ్డి,చంద్రపాల్ తదితర కార్యకర్తల నివాసాలకు వెళ్లిన శ్రీకాంత్ రెడ్డి కి ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, నాగశేషా రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప,భాస్కర్ నాయుడు, మధుసూదన్ రెడ్డి,ఆర్మీ వెంకట రమణా రెడ్డి,అమర కాంత్, ఇంద్రారెడ్డి, రెడ్డి శేఖర్,ప్రదీక్ రెడ్డి,పెద్ద రెడ్డెప్ప రెడ్డి, వెంకట రమణ నాయుడు,ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### బాధ్యతల పట్ల నిజాయితీ ఉండాలి – కడప ఎస్పీఅశోక్ కుమార్




**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** పోలీసులు ప్రజలతో అవినాభావ సంబంధాలు పెట్టుకుని అందు బాటులోఉండి సత్వరమే సమస్యలు తీర్చి బాధ్యతల పట్ల నిజాయితీగా ఉండాలని సోమవారం కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మండల కేంద్రమైన పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేసి పోలీసులకు సూచనలు ఇస్తూ తెలపడం జరిగింది. ముందుగా ఆయన కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయ ఆవరణాలను శుభ్రంగా ఉం చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తీర్చాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుంచి వస్తున్న కేసులను సత్వరమే తీర్చాలన్నారు. ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మండలంలోని గ్రామాల్లో గస్తీ ఏర్పాటు చేసి గూఢచారుల నుండి అంతరంగిక విషయాలు సేకరిస్తూ దొంగతనాలను, మట్కా, గ్యాంబ్లింగ్, నాటు సారా, ఇతర అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టి శాశ్వతంగా నిర్మూలిం చాలన్నారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ ను పరిశీలించి పోలీసులకు తగిన విధంగా సూచనలు ఇచ్చారు. మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు జరగ కుండా పోలీ సులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను తక్షణమే పరిష్కరిం చాలని ఎప్పటికప్పుడు వివరాలు అప్డేట్ చేయాలన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధుల గురించి తెలుసుకున్నాడు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. న్యాయస్థానంలోని చట్టాలపై, సెక్షన్ లపై, కౌన్సిలింగ్ లపై శిక్షలపై సిబ్బంది ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. రాత్రిపూట గస్తీని పెం చాలన్నారు. రహదారి ప్రమా దాలను నివారిం చాలన్నాడు. ఇందు నిమిత్తమై వాహన డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నాడు. ప్రజా ఫిర్యాదులు ఏవైనా వచ్చినట్లయితే క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాల న్నాడు. సిబ్బంది యొక్క వృత్తిపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తొందరగా పరిష్కారం చేస్తామన్నాడు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాం తంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పాత నేరస్తుల యొక్క సస్పెక్ట్ కార్యకలాపాలపై నిఘా నిలబెట్టాలన్నాడు. మం డలంలోని గ్రామా ల్లో నైట్ హాల్ట్ చేసి పోలీసులు ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు. శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో బ్రహ్మోత్సవాలపై దృష్టి పెట్టి ట్రాఫిక్ సమస్యకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన సీతారామ కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయుచున్న సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు ఎక్కువగా అమలు చేయాలని కడప చెన్నై ప్రధాన రహదారిలో ఉన్న ఒంటిమిట్ట క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందువల్ల దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదే శించాడు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తోపాటు స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.




# వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు అమూల్యమైనవి

### – టిడిపి నాయకుడు గంగారపు రామ్మూర్తి నాయుడు కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువు మిట్టలో గల వెలుగు స్వచ్ఛంద సంస్థలో సోమవారం గంగారపు రామ్మూర్తి నాయుడు సతీమణి వసంత లక్ష్మీల జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. సోమవారంవెలుగు స్వచంధ సంస్థకు విచ్చేసి వారి కుమారుడు నవీన్ కోడలు మనీషా ఇరువురి పుట్టినరోజు సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు రామ్మూర్తి నాయుడు వసంత కుమారికి వారి కుటుంబ సభ్యులకు వెలుగు సంస్థ కృతజ్ఞతలు తెలి యజేసి మెమొంటోను అందజేసి శాలువతో సత్కరిం చారు.ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు అమోఘ మైవన్నారు.ఈ కార్యక్రమంలో వసంత కుమారి, సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్భాగ్యలక్ష్మి,వార్డెన్స్వీటీ,సిబ్బంది, చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా గ్రామదేవతల ఊరేగింపు

### – భక్తిలో పరవశించిన పురప్రజలు



**బి.కొత్తకోట,మేజర్న్యూస్** : పట్టణంలో వెలసిన గ్రామదేవతల ఊరేగింపును పురవీధుల్లోఅత్యంతవైభవంగా నిర్వహించారు.వీధివీధినా మంగళహారతులిచ్చి స్వామివారికి టెంకాయ కొట్టి ప్రజలు భక్తిశ్రద్ధలతో పరవశించారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ కష్టాల నుండి గట్టెక్కించే గ్రామదేవతలు ఎంతో మహిమ గల వారన్నారు.ప్రతి ఏడాది గ్రామదేవతల ఊరేగింపు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అని,ఈ ఏడాది సైతం ఈ ఊరేగింపు కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిందన్నారు.గ్రామదేవతలు అంటే ప్రజలకు ప్రగాఢమైన భక్తి విశ్వాసాలు.గ్రామదేవతల చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# మరసం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఉగాది పర్వదిన వేడుకలు

### – 27వ వార్షికోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న కవితా పఠనం నాటకం

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మదనపల్లి రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకలు మంత్రముగ్ధులను చేశాయి.ఆదివారం సాయంత్రం స్థానిక చిత్తూరు బస్టాండులోని బొంతల వారి కళ్యాణ మండపం నందు మరసం అధ్యక్షులు పి.వి.ప్రసాద్,ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధర్ ఆచారి, కోశాధికారి జి.రామ్మోహన్ నాయుడుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అద్యంతం ఉత్సాహభరితంగా ముందుకు సాగింది. ఇందులో భాగంగా గాయనీ,గాయకులు తమ కవిత పఠనం పాటల ఆలాపనతో ఆహుతలను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. అదేక్రమంలో రిషివ్యాలీ అంతర్జాతీయ విద్యాసంస్థ ఎనిమిది తొమ్మిదవ తరగతి విద్యార్థులు మాతృ భాష తెలుగులో ఉగాది కవితలను చక్కగా ఆల పించి తెలుగు భాష మధుర్యాన్ని చాటి చెప్పారు. అదేవిధంగా సంగీత జ్ఞాపకాలు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు మృదంగ వాయిద్యంతో తమ ప్రతిభను నైపుణ్యాన్ని చాటిచెప్పారు.మరసం ఉగాది






వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా ఆవాలు స్వామి నాటిక ప్రేక్షకులందరినీ కడుపుబ్బా నవ్వించింది. మహాయోగి నిర్యాన ఘట్టం గుర్రం రామ్మోహన్ నాయుడు అందరినీ ఆలోచింపచేసింది.అనంతరం ఇటీవల డాక్టరేట్ అందుకున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్ మునుగోపాల కృష్ణ వారి సతీమణి ధనలక్ష్మిలను మరసం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అలాగే వృద్ధా ప్యంలో వయోవృద్ధులకు కుటుంబాలకి నడుమ యడం పెరుగుతున్న నేపథ్యంలో వారి సమస్యలను ఇతివృత్తంగా లఘుచిత్రాల ద్వారా జాతిని మేలు కొలుపుతున్న మునిగోపాలకృష్ణ ధనలక్ష్మి సేవలను కొనియాడారు.అదేవిధంగా స్వర్ణకారుల సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక కావడంతో పాటు సామాజిక సేవలో తమవంతు పాత్ర పోషి స్తున్న అప్పినపల్లి భాస్కరాచారిని సన్మానిం చారు. వారి చేతుల మీదుగా పలువురికి కండువా, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మాధిపతి నాగభూషణరావు,సురభి హేమలత, అనూష చంద్రమౌళి,వాసుదేవరావు, మోటివేటర్ రామ్మూర్తి,టీఎస్ దీపక్ గోపీనాథ్ రెడ్డి,శరత్ బాబు రాఘవేంద్రబాబుతో పాటు మరసం కుటుంబ సభ్యులు పురప్రముఖులు పాల్గొన్నారు.

# పీలేరులో సుఖ సంతోషాలతో జరుపుకున్న రంజాన్ పండుగ

**పీలేరు మేజర్న్యూస్** : పట్టణంలోని ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత వైభవంగా సుఖ సంతోషాలతో సోమవారం ఉదయం జరుపుకున్నారు. రంజాన్ నెల ప్రారంభం నుండి ఆదివారం వరకు ఉపవాస దీక్షలు చేశారు. ఈ దీక్షల వల్ల ఆకలి అనేది ఎలా ఉంటుంది అది ఒకటే కాకుండా దైవభక్తితో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉన్నారు. ఉదయం 8 గంటలకే అందరూ స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి మదనపల్లి రోడ్డు లోని ఈద్గా వద్దకు చేరుకున్నారు. జామియా మసీద్ మత గురువు అబ్దుల్లా రంజాన్ పండుగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. నమాజ్ తర్వాత ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇది ఇలా ఉండగా పట్టణంలో రాను రాను ముస్లింల సంఖ్య పెరుగుచున్నది. ఈద్గా ఉన్న స్థలం చాలడం లేదు. వేలమంది జాతీయ రహదారిలోనే నమాజ్ చేసుకున్నారు.



# కన్నులపండుగలా శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవం

### – పుష్పపల్లకిలో ఊరేగిన అమ్మవారు – హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** శ్రీ"విస్వావసు"నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మదనపల్లెలో శ్రీచౌడేశ్వరిదేవి జ్యో తుల మహోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండుగగా జరిగింది.చౌడేశ్వరిదేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు పురాణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు బ్రహ్మాండమైన ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజర య్యారు.ఆయనకి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీరుగట్టువారి పల్లెలోనే చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.అమ్మవారి చల్లని ఆశీస్సుల తో ప్రజల సంతోషంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.తొగటవీర క్షత్రియులు శ్రీచౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.అనంతరం ఆలయం ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండం లోకి భక్తులు దిగి మొక్కులు చెల్లించుకున్నారు. నీరుగట్టువారి పల్లెలోని వీధుల గుండా బ్యాండు మేళాల మధ్య జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్లారు.జ్యోతుల





ఊరేగింపుకు వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం పుష్పపల్లకిలో ఊరేగిన అమ్మవారు భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు,కోళాటాలు,చెక్కభజనలు,బళ్లారి డ్రమ్స్ ఆకట్టుకున్నాయి.మంగళవారం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఉట్లు తిరుణాల సందడిగా సాగింది. చౌడేశ్వరిదేవి ఉగాది మహోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయకమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వం మైనార్టీలకు ఎల్లవేళలా అండగా ఉంటుంది

మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత - రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని బండ్లపల్లె ఈద్గానందు ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్ధనలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గతంలో మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింల సంక్షేమానికి విశేష కృషి చేయడం జరిగిందని అదేవిధంగా నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మైనార్టీలకు అండగా ఉంటూ ప్రభుత్వ పరంగా అందాల్సినపథకాలన్నీవారికికేటాయించడం జరుగుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు దేవుని ఆశీస్సులు ఉండాలని అల్లాను ప్రార్ధించడం జరి గిందన్నారు. ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అల వర్చుకొని ఇతరులకుసహాయపడాలన్నారు. ప్రపంచమంతటా శాంతియుతంగాఉండేలాఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీఅందాలని దేశం, రాష్ట్రం, జిల్లా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాం క్షించారు. రాయచోటి పట్టణంలోని హిందూ, ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి జీవించి మన ప్రాంతానికి మంచి పేరుతీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రజలకు రంజాన్ పండుగశుభాకాక్షలుమంత్రితెలిపారు. ఈ కార్యక్ర మంలో రాయచోటి పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# ఘనంగా రైల్వే కోడూరులో రంజాన్ వేడుకలు


పాల్గొన్న కూటమి నాయకులు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని మైసూరువారి పల్లె ఆవరణంలో సోమవారం మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ,రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి, ముక్కా సాయి వికాస్ రెడ్డిలు పాల్గొని ముస్లింల ప్రార్ధనలో పాల్గొనిన వారందరికీ శుభాకాంక్షలు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ముస్లింల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని కానీ కూటమి ప్రభుత్వం అధికారం లేక వచ్చిన తర్వాత ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన బంగారు కుటుంబ పథకం కింద దనిక కుటుంబాలు నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆర్థికంగా పైకి తెచ్చేందుకు సాయం చేయాలని వారు అన్నారు. ముఖ్యంగా కులమతాల అతీతంగా రంజాన్ పండుగలో పాల్గొని ముస్లింలందరూ సుఖసంతోషాలతో పండగ వేడుకలలో పాల్గొని సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.




ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లింలు అందరూ నల్ల బ్యాడ్జీలతో ప్రార్ధనలోపాల్గొనడం విశేషం. ఈకార్యక్రమంలోజనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర పిసిఎన్ బ్రదర్స్ ముస్లిం పెద్దలు కోడూరు మస్తాన్ వైయస్ అన్వర్ భాష కరిముల్లా పఠాన్ బాబాసాహెబ్ సలీం ఎస్ ఏ సలాంషఫీనార్జాలహేమరాజ్‌నవీన్‌తోపాటు కోడూరు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, ముక్కావరలక్ష్మీ



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపం నంద రెడ్డికి వచ్చిన సి.ఎం.ఆర్ రిలీఫ్ ఫండ్ దరఖాస్తులును పరిశీలించి తొందరగా సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసహాయం చెక్కు రూపంలో తెప్పించి సోమవారం ఎం. ఎల్.ఎ ఆరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి స్వయంగా బాధితుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులు ను అందజేశారు. పుల్లంపేట మండలంలోని టి.కమ్మపల్లె పంచాయతీ లోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన తోట గంగయ్య కు 1,58,285 రూపాయిలు, కొత్తపేట రాచపల్లి గ్రామానికి చెందిన గాలి చర్ల సుబ్బరాజుకు,20,524 రూపాయిలు, దలవాయిపల్లికి చెందిన ఉమా మహేశ్వర్ రెడ్డికి 45,000 రూపాయిలు,పి.వి.జి పల్లి కుచెందిన తరిగోపుల పద్మావతికి 1,18,251రూపాయిలు ఇటీవల ఆసుపత్రిలో ఎక్కువ ఖర్చులు చేసి ఆర్థిక పరంగా ఇబ్బంది పడుతున్న సమయంలో వారికి చెక్కులను అందజేసి బాధితుల కుటుంబానికి అండగా నిలిచారు. అంతేకాకుండా పుల్లంపేట పేట మండలంలోని ప్రతి గ్రామంలో రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు చేపిస్తామని, పక్కా గృహాలు, సి,సి రోడ్ల నిర్మాణాలు కూడా ఎక్కువగా మంజూరు చేపిస్తామని పుల్లంపేట మండలం మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని హామీ ఇచ్చారు. అందులకు గ్రామ గ్రామస్తులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలూరు కృష్ణమనాయుడు, కావుటూరి శ్రీరాములు నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,పోలసాని కిరణ్, సింగమల రాహుల్ రెడ్డి, సింగమల సాయిగిరీష్ రెడ్డి,యద్దలపల్లి పెంచలయ్య, మాదినేని బలరామయ్య కొండంపల్లి మల్లి, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అభయ ఆంజనేయస్వామి జాతరలో పాల్గొన్న మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిసోమవారంరాయచోటి మండలం, గరుగుపల్లె అభయ ఆంజనేయస్వామి దేవస్థానం తిరుణాల సందర్భంగా మంత్రి హాజరై అభయఆంజనేయస్వామిగుడిలోప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గరుగుపల్లి ఆంజనేయస్వామి తిరుణాలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని మంత్రి తిరుణాల కమిటీ సభ్యులకు సూచించారు.



# శ్రీచౌడేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

- తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** శ్రీచౌడేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ చినబాబు ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్యలు ఘనస్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ తొగటవీర క్షత్రియుల ఆరాధ్య దైవం శ్రీచౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగడించిందన్నారు. కోర్కెలుతీర్చేకలపవల్లిగాఅమ్మవారు ప్రసిద్ధిగాంచారని, అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తుంటారని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ పటిష్టమైన ఏర్పాట్లు చేశారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి సత్య,అనంత (సొసైటీ) రామచంద్ర,శ్రీకాంత్,మహబూబ్ ఖాన్ పాల్గొన్నారు.


# గుర్తు తెలియని యువకుని అనుమానస్పద మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం హస్తవరం రైల్వే స్టేషన్ లో సోమవారం రైల్వే పట్టాలపై గుర్తు తెలియని యువకుని అనుమానస్పదమృతిచెందారు. మృతదేహం వద్ద మృతునికి సంబంధించి ఎటువంటి వివరాలు లభ్యం కాలేదు. వివరాలు తెలియరావలసి ఉంది. మృతి చెందిన యువకుడు ముస్లిం మైనారిటీకి చెందిన వాడిగా భావిస్తున్నారు రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరణించిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల 9963898986 నెంబర్ కుసమాచారం అందించగలరని నందలూరు ఆర్పిఎఫ్ వారు తెలిపారు.

## వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర యూత్ వింగ్ ఉపాధ్యక్షుడిగా పుర్రా ప్రసాద్

– వాల్మీకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర యూత్ వింగ్ ఉపాధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం,మాలేపాడు గ్రామానికి చెందిన పుర్రా ప్రసాద్ వాల్మీకి ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా ఆయన సోమవారం మాట్లాడుతూ వాల్మీకి (ఎస్టీ) హక్కుల పునరుద్ధరణ నా ప్రధాన లక్ష్యమని అన్నారు.వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చారిత్రక,న్యాయపరమైన హక్కులను తిరిగి సాధించేందుకు ప్రభుత్వం,సంబంధిత శాఖలతో సమన్వయం చేసి మా హక్కులను సాధించేందుకు నిరంతరంగా ప్రయత్నిస్తాన న్నారు.తనపై నమ్మకంతో ఈ గొప్ప బాధ్యత అప్పగించిన బోయ కుల బాంధవులకు ,పెద్దలకు,నాయకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ పదవిని తాను సమాజ సేవా ధృక్పథంతో,నిబద్ధతతో నిర్వహిస్తూ బోయ యువత,మహిళలు, విద్యార్థులు,ప్రజల అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేస్తానన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు,స్వయం ఉపాధి కోసం అవ సరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వ పథకాలను బోయ సమాజానికి చేరువ చేస్తానని స్పష్టం చేశారు.ఎంఎస్ఎంఈ ,స్వయం సహాయ సంఘాలు,బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేందుకు సమన్వయం చేస్తాను.బోయ మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా స్థిరపడే అవకా శాలను కల్పించి,స్వయం సహాయ సంఘా లకు మద్దతు అందించి,మహిళా సాధికారత కోసం కృషి చేస్తాను.బోయ ప్రజలకు ఎదురవుతున్న అన్యాయాలను ఎదుర్కొనేం దుకు న్యాయ పరిరక్షణ,ఉచిత న్యాయ సహాయం,అధికారులతో సమన్వయం చేస్తా నన్నారు.ప్రతి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బోయా సంఘాన్ని బలోపేతం చేయడం,కొత్త సభ్యులను చేర్చుకోవడం, బోయ సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికే తన తొలి ప్రాధాన్యత అన్నారు.ప్రజల అభిప్రాయాలు, సూచనలతో ముందుకు సాగుతూ,బోయ ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు.


## గుర్తు తెలియని వృద్ధుని శవానికి అంత్యక్రియలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని కనువ ౦లోపల్లి రైల్వే స్టేషన్ నందు గుర్తు తెలియని 60 సంవ త్సరాల వృద్ధుని శవానికి సోమవారం శ్రీకాశీ విశ్వనాథ సేవా సమితి అనే స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వ హిం చారు. అనాధ వృద్ధుడు మృతి చెం దడంతో సిద్ధవటం పోలీసులు చుట్టుపక్కల విచారించారు.అతనినిసంబంధిత బంధు వులు ఎవరూ రాకపోవడంతో కడప నగరం లోఅనాధఅంత్యక్రియలునిర్వహిస్తున్న శ్రీకాశీ విశ్వనాథ సేవా సమితి అనే స్వచ్ఛంద సేవా సంస్థ వారికి అంత్యక్రియల నిమిత్తం అప్పగించారు.వారు హిందూ సంప్ర దాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోసంస్థసభ్యులుఆర్టీసీ కానిస్టే బుల్ గుండ్లకొండ రవి, నాగుల రాంప్రసాద్( ఆర్టీసీ రిటైర్డ్ డిఎం), రెడ్డి లక్ష్మణ్ దామోదర్, సివిల్‌సప్లైసురేష్,ఎలక్ట్రిషన్ మధు, సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగలలో రంజాన్ ఒకటి. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు ముగిసిన తర్వాత భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకుంటారు. సోమ వారం మండల కేంద్రంలోని రెడ్డివారిపల్లెకు సమీపంలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు ఈద్ ముబారక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయం 8 గంటలకే నూతన వస్త్రాలు ధరించి దర్గా చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి 5 పూటలా ప్రార్థనలు చేశారు. మత గురువు మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లిం సోదరులుభక్తిభావాన్నిపెంపొందిం చుకోవా లని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## . క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్



**రాజంపేట మేజర్ న్యూస్:** ముస్లింలు పవిత్రంగా భావించే' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్' అని సయ్యద్. గౌస్ పీర్ అన్నారు. మండలంలోని అన్ని మస్జిద్ లతో పాటుగా మన్నూరు, టౌన్ ఈద్గాలో, సోమ వారం పవిత్ర రంజాన్ ప్రార్థనలు నిర్వహించు కున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతూ పండుగ, పర్వదినం అంటే శుభవేళ, ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే 'రంజాన్' పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అంది స్తుంది. నమాజ్ దుష్టచింతనల్ని, దురాగ తాల్ని, కుహనా సంస్కారాన్ని ఎదుర్కోగలదు. సత్ప్రవర్తనను నేర్పించగలదు. సత్ప్రవర్తనగల వ్యక్తి సర్వేశ్వరుని దృష్టిలో అందరికన్నా మిన్న (ఖురాన్ 49:13) ఈద్‌ను శ్రామికుని వేతనం లభించే రోజు అని ఖురాన్ విస్పష్టం చేసింది. నెల రోజులు కఠోరవ్రతం పాటించినవారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం ఈ రోజే లభిస్తుందని విశ్వాసం. పర్వదినాన ఉదయం స్నానపానాదులు ముగించుకుని వస్త్రాలు ధరించి సుగంధం పన్నీరు పూసుకుని తక్బీర్ పఠిస్తూ ఈద్గాకు చేరుకున్నారు. ఈద్గాలో ప్రార్ధన చేశారు. ఇహ్‌దినస్సిరాత్ ముస్తఖీమ్ (మాకు సన్మార్గాన్ని చూపు). సమస్త మానవాళి హృదయాల్ని సద్బుద్ధితో నింపాలని అల్లాహ్ ను కోరడం జరుగుతుందన్నారు. రంజాన్ పండుగ మతసామరస్యానికి, పరస్పర సదవగాహనకు, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రంజాన్ నెలలో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం జరుగుతుందన్నారు. సంపాద నాపరులైనవారు, సంపన్నులైనవారు రంజాన్ నెలలో 'జకాత్' అచరించాలని ఖురాన్ బోధిస్తోందన్నారు. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని ' జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారన్నారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు, కనకాలను ఏవైనా నిరుపేదలకు దానంగా ఇవ్వాలన్నారు. పేదవారు కూడా అందరితో పాటు పండుగను జరుపు కొనడానికి, సంతోషంలో పాలుపంచుకు నేందుకు ఈ జకాత్ ఉపయోగ పడుతుం దన్నారు. జకాత్' తో పాటు ' ఫిత్రా' దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంద న్నారు. మూడుపూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం మతం ఉద్బోధిస్తోంద న్నారు. దీనినే ' ఫిత్రాదానం' అని పిలు స్తారన్నారు. ఉపవాస వ్రతాలు విజయ వంతంగా ముగిసినందులకు అల్లాహ్ పట్ల కృతజ్ఞతగా పేదలకు ఈ ఫిత్రాదానం విధిగా అందజేస్తారన్నారు. ఈ ఫిత్రాదానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలన్నారు. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలన్నారు. దీనివలన సర్వపాపాలు హరించబడి, పుణ్యం దక్కుతుం దనే నమ్మకం ఉందన్నారు. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయని, ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానంవల్లక్షమించబడతాయని మహ మ్మద్? అనుచరుడు అబ్దుల్లా బిన్ మసూద్ తెలియజేయడం జరుగుతుందన్నారు. అనం తరం ముస్లిం సోదరులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనలునిర్వహించారు.ఒకరినొకరు ఆలిం గనంచేసుకునిశుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా వీరబల్లి వెంకటరమణ



**లక్కిరెడ్డిపల్లి , మేజర్‌న్యూస్ :** జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అన్న మయ్యజిల్లాఅధ్యక్షునిగావీరబల్లి వెంకట రమణ ను నియమించినట్లు చేతివృత్తుల జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి కు చెందిన వీరబల్లి వెంకటరమణ మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతాయుతమైన జిల్లా అధ్యక్ష పదవి అందించినందుకు జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున కు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే మండల అసెంబ్లీ కమిటీలు ఏర్పాటు చేసి చేతి వృత్తి చేసే ప్రజల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి వాటిని పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా చేతివృత్తుల ఐక్యవేదిక అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన వీరబల్లి వెంకటరమణకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట సమీపంలో సోమవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీకొని మదనపల్లి అమ్మ చెరువు మిట్ట కు చెందిన శ్రీరాములు కొడుకు కంపొళ్ల శంకర(43) మృతి చెందాడు. మృతుడు శంకర టెంపో నడుపుకుని భార్య శాంత, పిల్లల్ని పోషించుకుంట న్నాడు. ఈ క్రమంలో తన అత్తగారి ఊరు అయిన తనకంటివారిపల్లిలో జరుగుతున్న జాతరకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా, మార్గ మధ్యంలో ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి ఎస్సై నరసింహుడు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీలు నిరసన

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట ఈద్గా మైదానం వద్ద సోమవారం రంజాన్ సందర్భంగావక్ఫ్ బిల్లు కు నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం మైనారిటీల కు వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డివైసీపీ శ్రేణులు తదితరులు మద్దతు పలికినారు. ముందుగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లింమైనారిటీలు బ్యానర్లు చేతపట్టి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసినారు.నిరసనకార్యక్రమంలోరాజంపేటమున్సిపల్‌చైర్మన్ పోలా శ్రీని వాసులురెడ్డి,వైసీపీశ్రేణులుముస్లింమైనారిటీలుభారీగా పాల్గొన్నారు.

